

# పిల్లల మనస్తత్వ శాస్త్రం

డా॥ దూర్జటి సుబ్బారావు



మొదటి అధ్యాయం

# ఉపోద్ఘాతం

**పి**ల్లల మనస్తత్వాన్ని గురించి అర్థం చేసుకోవాలంటే మనం వాళ్ళని పరిశీలించాలి. ముఖ్యంగా మన పిల్లల్లో ఏయే విషయాన్ని పరిశీలించి చూడాలనేది ముందుగా తెలుసుకోవాలి. ఎందుకంటే, శాస్త్రరీత్యా నిర్వచనం చేయటానికి అందని చిన్న ప్రాణులు పిల్లలు. వాళ్ళనర్థం చేసుకోవటం చాలా కష్టం.

రమణ అనే పిల్లవాడిని తీసుకుందాం. తల్లి అతని చిరునవ్వులోని సౌందర్యాన్నీ, ఇతరులు మొదటిచూపులో అతని పిల్లికళ్ళూ, నొక్కుల జుట్టునీ, ఉపాధ్యాయుడు అతని నడవడినీ మాత్రమే చూడగలరు. ఇవి రమణ గురించి మనకు పైకికనిపించే కొన్ని చిహ్నాలు మాత్రమే. ఆ పిల్లవాణ్ణి ఒక గంటో, ఒక రోజో, ఒక నెలో మనదగ్గర ఉంచుకోవాల్సివస్తే వాణ్ణి గురించి మనం చాలా తెల్సుకోవాల్సి ఉంటుంది – వాణ్ణి జాగ్రత్తగా పెంచాలంటే, మనం వాణ్ణి అర్థం చేసుకోవటం అవసరం. రమణ అనే ప్రాణితో మనం మెలగదలచుకున్నాం – కాబట్టి ఆ ప్రాణి తాలూకు గుణగణాలు తెలిసివుంటే, మనం వాడితో మెలగటం కొంతవరకు సులభం అవుతుంది.

చాలామంది పిల్లల్ని అర్థం చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించరు. ఇది చాలా శోచనీయం. కొంతమందికి పిల్లల్ని శ్రద్ధగా పరిశీలించి అర్థం చేసుకోవటమన్నది తెలీదు. పిల్లల విషయంలో బాధ్యత వహించే చాలామంది; పిల్లల్ని పెంచటం తప్ప మిగతా పనులు బాగా చేస్తారు. వాళ్ళు ఏదైనా ఒక పని నెరవేర్చాలంటే, దానిని గురించి వారికి కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలుంటాయి. వాటిని ఎలా ఆచరణలో పెట్టాలో కూడా వారికి తెలుసు. కాని పిల్లల విషయంలో మాత్రం అట్లా కాదు. చాలామంది నర్సులు, దాదులు, రమణను సరైన మార్గంలో పెట్టలేక పోయినారు. ఎట్లా ప్రవర్తించాలో అతనికి

### రెండవ అధ్యాయం

# పుట్టుకకు పూర్వదశ

సాధారణంగా పరిశీలకులు శిశువు పుట్టుకతో తమ పరిశీలన ప్రారంభిస్తారు. అయితే అది సరైన పద్ధతి కాదు. ఎందుకంటే పుట్టుక అనేది ఒక జీవి ఉత్పత్తి గానీ, ప్రారంభం గానీ కాదు. మనిషి జీవితచక్రం అతని జననానికి ముందు నుంచే మొదలవుతుంది. వంశపారంపర్యత (Heredity), పరిసరాల (Environment) ప్రభావం శిశూదయానికి తొమ్మిది నెలల పూర్వమే ప్రారంభమౌతుంది. పిల్లలు వంశపారంపర్యతను తమ తల్లిదండ్రులనుంచి ఏ విధంగా గ్రహిస్తారు? గర్భస్థ శిశువుపై పరిసరాల ప్రభావం ఏ విధంగా వుంటుందీ వంటి విషయాల్ని గురించి జీవశాస్త్రాన్ని ఒకమారు పరిశీలించటం అవసరం.

వంశపారంపర్యత, పరిసరాల ప్రభావం – ఇవి రెండూ ఒకదాన్తో ఒకటి కలిసిపోయి వుంటాయి. వీటిని వేరుచేయటం కుదరదు. ముందుగా మనం గమనించాల్సిన విషయం ఇది. "వంశపారంపర్యత" (వారసత్వం) అంటే, ఒక వ్యక్తి తన జీవిత ప్రారంభంలో తన తల్లిదండ్రుల్నించి పొందిన మూల పదార్థం. అంతేగాని, మనం వాడుకలో ఉపయోగించే అర్థాన్ని జీవశాస్త్రంలో ఉపయోగించరు. "పరిసరాల ప్రభావం" అంటే ఆ వ్యక్తిపై బాహ్య పరిస్థితుల ప్రభావం. ఈ రెంటిలో ఏది ప్రధానం అన్నది అనవసరమైన తర్కం. ఇది సైకిలు తయారీకి పనికివచ్చే పదార్థం ముఖ్యమా, లేకపోతే దాన్ని తయారుచేసే పద్ధతి ముఖ్యమా అన్నట్లుగా వుంటుంది. తయారయ్యే సైకిలు – హెర్క్యులస్, ర్యాలీ, హిందూస్తాన్ ఏదైనప్పటికీ పదార్థం, పద్ధతీ రెండూ అవసరమే. ఈ పోలిక మానవ ప్రాణి అభివృద్ధికి చాలావరకు పోలివుంది. వంశపారంపర్యత మూల పదార్థాన్ని సమకూరుస్తుంది. పరిసరాల్ని

మనిషికీ మనిషికీ మధ్య ఉండే భేదాల్ని నిర్ణయించటంలో దీని పాత్ర చాలా ముఖ్యమైందని చెప్పవచ్చు.

## తగ్గింపు విభజన

ఈ పద్ధతిలో క్రోమోజోముల విభజన వలన కొత్తగా ఏర్పడిన కణాలు మూలకణాలకంటె భిన్నంగాను, మళ్ళీ వాటిలో ఒకదానికొకటి భిన్నంగాను ఉంటాయి. మానవకణంలోని 48 క్రోమోజోములు 24 జతలుగా ఏర్పడి వున్నాయి. అందులో ఒకటి తల్లినుంచి, మరొకటి తండ్రినుంచి వచ్చేవి. బొమ్మ-4లో తండ్రివైపు క్రోమోజోములు నల్లగాను, తల్లివైపు క్రోమోజోములు తెల్లగాను చూపబడ్డాయి. జతలో ఒకటి నల్లగా, ఒకటి తెల్లగా వున్నాయి. ఒకే జతలో రెండు తెల్లగా గాని, నల్లగాగాని లేవు. 4వ బొమ్మలో 6 జతల క్రోమోజోములున్న కణం విభజనకు పూర్వదశ. 4 ఎ బొమ్మలో మధ్యదశ. (ఇది స్పష్టత కోసం ఊహించబడింది.) అంటే రెండుగా మారుతున్న దశ. బొమ్మ 4 బిలో మూడే క్రోమోజోములున్న రెండు కొత్తకణాలు చూపబడినాయి. ఈ విభాగంలో ప్రతి క్రోమోజోము తన జతనుంచి విడిపోయి. ఒకటి ఒక కణంలోకి, రెండవది మరో కణంలోకి పోతాయి. అయితే ఈ జతల్లో ఏది ఏ కణంలోకి పోతుందో మనకు తెలీదు. ఒక్కోసారి ఒక జతలోని తండ్రివైపునుండి వచ్చే క్రోమోజోము ఒక కణంలోకీ, ఒక్కోసారి మరో కణంలోకీ పోవచ్చు. క్రొత్తగా ఏర్పడిన కణంలోని 24 క్రోమోజోముల్లో తండ్రివైపు తరంనుంచి 15, తల్లి వైపునుంచి 9 లేక తండ్రివైపు నుంచి 5, తల్లి వైపు నుంచి 19 లేక 24 మొత్తంగల సాధ్యమైనన్ని రకాల పొందికలో ఒకటై వుండవచ్చు. దీనివలననే ప్రతి కొత్త బీజకణం మిగతా వాటికంటె భిన్నంగా ఉంటుంది. అందుచేతనే ఒకే తల్లిదండ్రులకు పుట్టిన బిడ్డల్లో కొంతమందికి తల్లివైపు వారినుంచి కొంత మందికి తండ్రివైపు వారినుంచి ఎక్కువ పోలికలు వస్తుంటాయి. ఒక బిడ్డకీ మరో బిడ్డకీ మధ్య అనేక వ్యత్యాసాలుండటానికి ఈ తగ్గింపు విభజనే కారణం. అన్ని కణాల్లోనూ ఒకే ఆకారం, పరిమాణంగల 24 క్రోమోజోములు వున్నప్పటికీ, లోపల వాటి సర్దుబాటుకు ఒక ప్రత్యేకత వుంటుంది.

## జీనుల ప్రాబల్యం

ప్రతి క్రోమోజోములోను జీనులు ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయబడి వుంటాయి. ప్రతీ జీను (లేక కొన్ని జీనుల సమూహం) పుట్టబోయే శిశువుకు సంబంధించిన అనేక లక్షణాల్ని నిర్ణయిస్తుంది. కొన్ని ప్రత్యేక జీనుల సముదాయం దేహంలోని ఒక ప్రత్యేక భాగాన్ని కాని, అనేక భాగాల్ని కానీ, ఏర్పరచటంలో ప్రభావం కలిగి వుండవచ్చు.

## పెరుగుదల సూత్రాలు

నెల నెలా పిండంలో జరిగే మార్పుల్ని గమనిద్దాం. ఒకే సమయంలో దేహంలోని అన్ని భాగాలు పెరగవు. కొన్ని నిర్మాణాలు, అంగాలు వివిధ వేగాల్లో పెరుగుతాయి. ఒక భాగం కొన్నాళ్ళు పెరిగి క్రమంగా పెరుగుదల తగ్గిపోతుంది. అది పూర్తవటంతో మిగతా భాగాలు దాంతోపాటు పెరుగుతాయి. ఇది శరీరం పెరుగుదలలో ఒక ముఖ్యమైన సూత్రం. పుట్టుకకు ముందూ ఆ తర్వాత కూడా ఈ సూత్రం వర్తిస్తుంది. ఉదాహరణకి, ఎముకలు ఆరునెలలు పొడవుగా పెరిగి, తర్వాత ఆరు నెలలు అడ్డంగా పెరుగుతాయి. తొంటి ఎముకలు అడ్డంగా పెరిగేటప్పుడు కాలి ఎముకలు పొడుగ్గా ఎదుగుతుంటాయి. ఇవన్నీ శాస్త్రవేత్తల పరిశోధనా ఫలితాలు. దేహం తాలూకు అనుపాతాల్ని గనక మనం పరిశీలించి నట్లయితే పై సూత్రాలు స్పష్టమౌతాయి. గర్భస్థ శిశువు, పుట్టిన శిశువు, ఆరేళ్ళ బిడ్డ, పన్నెండేళ్ళ బాలుడు, యుక్త వయస్కుడు – వీళ్ళ తలలు, చేతులు, కాళ్ళపొడవు, దేహపరిమాణం **ix** వ పేజీలోవున్న బొమ్మలను పోల్చిచూడండి. పిల్లల తలలు చాలా పెద్దవిగాను, కాళ్ళు, చేతుల నిడివి తక్కువగాను వుండటాన్ని గమనించవచ్చు. క్రమంగా, ఎదిగేకొద్దీ అవన్నీ సరైన స్థితికి వస్తాయి. పెరిగే పిల్లవాడి దేహంలోని వివిధ భాగాల అభివృద్ధి తాలూకు వివిధ దశల్ని వూహించండి. అవన్నీ పరిపూర్ణత నందుకునే ఒకే అభివృద్ధి క్రమంలో వుండవు. ఈ సూత్రం వివిధ దశల్లో ఉండే పిల్లల మానసికాభివృద్ధిలో కూడా వర్తిస్తుంది. కాని, మనకి శారీరకాభివృద్ధిని గురించి మాత్రమే ఎక్కువ తెలుస్తుంది.

"బాబు ఒక పక్క తంతున్నాడు." "పక్కకు పొర్లుతున్నాడు." "ఇటు అటు కదులుతున్నాడు" – ఇవి సాధారణంగా ఆరు – ఎనిమిది నెలల గర్భావస్థలో వున్న తల్లులు చెప్పే మాటలు. ఈ దశకు సంబంధించిన పిల్లల కదలకల్ని తెలుసుకోగలరు గాని, అవి ఏ రకమైన కదలికలో చెప్పలేం. అయితే, శిశువు పుట్టగానే అనేక రకాల కదలికల్ని కలిగి ఉన్నాడనటంలో సందేహం లేదు. అవి కేవలం పుట్టుక తర్వాతనే కలిగినవికావు. అంతకుముందే అనేక నెలల్నించి అభివృద్ధిచెంది, పుట్టిన తర్వాత శిశువు వివిధ చర్యలు చేయగల స్థితిలో ఉన్నాడని అర్థం చేసుకోవాలి.

## సంగ్రహ కథనం

పుట్టుకకి ముందు ఏం జరుగుతుందో ఒకసారి పునఃపరిశీలిద్దాం. మనిషి జీవితచక్రం స్త్రీ పురుష బీజాల కలయికతో ప్రారంభం అవుతుంది. అప్పటికి ఆ మనిషి వంశపారంపర్యత క్రోమోజోములు నిర్ణయిస్తాయి. తర్వాత కొద్దికాలంలోనే పరిసరాల ప్రభావం మొదలౌతుంది.

మూడో అధ్యాయం

# శిశుదశ : తొలి రెండు సంవత్సరాలు

**పి**ల్లల్ని గురించి తెలుసుకోటానికి రెండు ముఖ్యమైన ఆధారాలున్నాయి. ఒకటి, శిశు అభివృద్ధి శాస్త్రజ్ఞుల (Child development Specialists) నివేదికలు. రెండు, డాక్టర్లు, నర్సులు, తయారు చేసే రోజువారీ పరిశీలన పట్టికలు. (Observation reports)

పుట్టిన పాపల్ని గురించి అమెరికాలోని ఓహియో, యేల్ విశ్వవిద్యాలయాల్లోను, జర్మనీ, ఆస్ట్రియా, జపాన్, రష్యా, దేశాల్లోని అనేక విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరిపారు. ముఖ్యంగా మేర్‌యేర్ విశ్వవిద్యాలయంలో – ఆర్ నోర్డ్ గెసెల్, పుట్టిన పాపల దినచర్యల్ని ప్రతి నిమిషం ఫోటోతీయటం, రిపోర్టులు తయారు చేయటం, వసతులు ఏర్పాటు చేయటమేకాక, కొన్ని మంచి పుస్తకాలను కూడా ప్రచురించారు. ఇంకా కొన్ని విశ్వవిద్యాలయాలు శిశు సంరక్షక విభాగాల్ని ఏర్పర్చి, పిల్లల శారీరక పెరుగుదల, మానసిక సాంఘిక అభివృద్ధులు, భావోద్రేకాలు, ఆహార పానీయాలూ, విద్య మొదలైనవాటి గురించి పరిశోధనలు చేస్తున్నాయి.

పిల్లల్ని గురించి వివరంగా తెలుసుకోవాలంటే, వాళ్లను గురించి పుస్తకాలు చదివినంత మాత్రాన లాభంలేదు. రకరకాల పిల్లల్ని పరిశీలించటం ఎంతో అవసరం. చిన్ని పాపలు మొదటి రోజుల్లో బయటి ప్రపంచానికి దూరంగా పురిటిగదుల్లో ఉంటారు. కాబట్టి మన పరిశీలనకి అందుబాటులో వుండరు. పొత్తిగుడ్డల్లోవుండే పాపల్ని కొద్ది క్షణాలకు మించి చూచేందుకు వీలుండదు. కాని ఈ రోజుల్లో పుట్టిన బిడ్డల్ని చూడవచ్చును. ముడతలుపడిన

## ఆరు నెలల శిశువు

ఆరు నెలల తర్వాత, శిశువు వ్యాపార ప్రకటనల్లో కనిపించే శిశువులా వుంటాడు. ముఖంలో ముడతలు, ఎర్రదనం పోయి నిండుదనం చోటుచేసుకుంటూ తల నిటారుగా పెడతాడు. తన చుట్టూ నాల్గువైపులా జరిగే విషయాల పట్ల ఆసక్తిని కనబరుస్తాడు. శాస్త్ర నిర్వచనాని కందని ఒక వ్యక్తిత్వాన్ని కల్గివుంటాడు.

ఈ దశలో బరువు పుట్టినప్పటి కంటె రెండింత లుండవచ్చు. అంటే 14½ నుంచి 17 పౌనులు దాకా ఉంటుంది. ఎత్తు దాదాపు 25 అంగుళాలు వుంటుంది. ఒకటి రెండు పళ్ళు కూడా రావచ్చు. పొట్ట సమంగాను, కాళ్ళు నిటారుగాను ఉంటాయి. పూర్వంలా యిప్పుడతనిది అసహాయ స్థితి కాదు, బోర్లా పడటం, పక్కకు తిరగటం ఆరంభిస్తాడు. నిలబెట్టితే కాలివేళ్ళతో నేలని తంతూ, పైకీ కిందికీ దుముకుతూ ఆనందాన్ని అనుభవిస్తుంటాడు. ఇక భాష విషయానికొస్తే అనేక శబ్దాల్ని, ఒకదాని కొకటి సంబంధం లేకుండా చేస్తుంటాడు.

ఆరు నెలల పిల్లలు ఎక్కువసేపు ఆధారం లేకుండా కూర్చోటం – విశేషం. చాలామంది దిండ్ల నానుకొని కూర్చోగలరు. ఏదో ఒక ఆధారం వాళ్ళకవసరం. ఆధారం తప్పిపోతే పడిపోతారు. ఎక్కువసేపు కూర్చోలేరు. కూర్చొని చుట్టు ప్రక్కలు చూడటం మొదలుపెట్టాక వెల్లకిలా పడుకుని వుంటే చుట్టుప్రక్కల జరిగే వాటిని చూడటం కుదరదు. అందుకనే పిల్లలందుకు ఇష్టపడరు. ఈ దశలో వుండే పిల్లల్ని ఏడిపించాలంటే, కూర్చొనివున్న వాళ్ళనిగాని, మన చేతుల్లో వున్న వాళ్ళని గాని వెల్లకిలా పడుకోబెడ్తే చాలు.

ఈ దశలో చేతుల్ని ఎట్లా ఉపయోగిస్తారో గమనించండి. పిడికిలితో వస్తువుల్ని తటాలున పట్టుకుంటారు. మనలాగా బొటనవేలు మిగతా నాలుగు వేళ్ళకు ఎదురెదురుగా ఉండేట్లు వుంచి వస్తువుల్ని పట్టుకోవటం వాళ్ళకి చేతకాదు. మెరిసే రంగుని గనక యిస్తే దాన్ని పట్టుకోవటానికి ప్రయత్నం చేస్తారు. నిర్దిష్టమైన గురిలేనప్పటికీ, అనేకసార్లు ప్రయత్నం చేసి ఎలాగో పట్టుకుంటారు. మళ్ళీ యింకో రింగుని గనక యిస్తే, మొదటిచ్చిన దాన్ని వదిలేసి, అదే చేత్తో రెండో దాన్ని అందుకుంటారు. అప్పుడు రెండో చెయ్యి కూడ అదే విధమైన చలనాన్ని కలిగి వుంటుంది. ఇది పసిదినాల పరిపూర్ణ చలనం ఛాయల్ని చూపిస్తుంది.

తల్లి యెడ శిశువు చూపించే స్వభావాన్ని పరిశీలించండి. తల్లి తమకు దూరమవటాన్ని కొంతమంది పిల్లలు ఒప్పుకోరు. తల్లి గనక కొంత ఎడమవుతూ గమనిస్తే చాలు, ముఖం ముడతలు వేసి, చేతులెత్తి బిగ్గరగా అరుస్తారు. కొంతమంది పిల్లలు తల్లి దూరంగా

## నాల్గవ అధ్యాయం

# బాల్యం - మొదటి దశ

*(రెండు నుంచి నాలుగు సంవత్సరాల శిశువు)*

**రె**ండు నుంచి నాలుగు సంవత్సరాల వయసు పిల్లల్ని నర్సరీ స్కూళ్ళలోను, నాల్గు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల్ని కిండర్‌గార్టెన్లల్లో, మాంటిస్సోరి స్కూళ్ళలో మనం చూడగలం. ఇటువంటి స్కూళ్ళు ఎక్కువగా పాశ్చాత్య దేశాల్లో ఉన్నాయి. పాశ్చాత్య విద్యనీ, నూతన విద్యా విధానాల్నీ అమలుచేయటంకోసం ఇటీవల మనదేశంలో కూడా కొంత మంది విద్యావేత్తలు, సాంఘిక శాస్త్రజ్ఞులు ఇటువంటి పాఠశాలల్ని స్థాపించారు. మన దేశంలోని నగరాలు, పట్టణాల్లో పిల్లల చదువు విషయంలో ఇటువంటి స్కూళ్ళు చాలా ప్రాముఖ్యం వహిస్తున్నాయి. పూర్వం, హిందూ సమిష్టి కుటుంబంలో తాతయ్యలు, అమ్మమ్మలు, తల్లిదండ్రులు తమ తీరిక వేళల్లో ఈ వయసు పిల్లలకి కథలు, ఎక్కాలు, పురాణేతిహాసాల్నించి రసవత్తరమైన ఘట్టాలు బోధించేవారు. ఈ విధంగా ఆనాడు పిల్లలు తమ ప్రారంభ విద్యని ఇంట్లోనే పొందేవాళ్ళు. ఈ కాలం తల్లిదండ్రులకు అంత తీరిక వుండదు.కాబట్టి ఇలాంటి పాఠశాలల అవసరం పూర్తిగా వుందని విద్యావేత్తల అభిప్రాయం.

సాధారణంగా మన దేశంలో పిల్లల్ని ఐదేళ్ళు నిండాకగానీ ఎలిమెంటరీ స్కూల్లో ప్రవేశపెట్టరు. రెండు నించి నాలుగేళ్ళ వయసు పిల్లలు మన దేశంలో బడికెళ్ళే పిల్లల కింద లెక్కగాదు. ఈ దశలో ప్రతీ ఆరునెలల్లోను వాళ్ళలో అనేక మార్పులు వస్తాయి. ఆ మార్పులు వాళ్ళకి ప్రపంచ తాలూకు అనేక అనుభవాలనిస్తాయి. శారీరకంగా, మానసికంగా, సాంఘికంగా, స్వాభావికంగా వాళ్ళు అనేక మార్పులకు గురౌతారు.

### ఐదవ అధ్యాయం

# బాల్యం : రెండవ దశ

*(ఐదు – ఆరు – ఏడు సంవత్సరాలు)*

**బ**డిలో ప్రవేశించే మొదటిరోజు చాలా విచిత్రమైంది. సాధారణంగా అయిదో ఏడు నిండాకగానీ మన దేశంలో పిల్లల్ని బళ్లోవేయం. పిల్లలు బడికి వెళ్ళటం అంటే తల్లినీ, ఇంటినీ వదలి కొత్తచోటికి వెళ్ళటం. బాల్య జీవితంలో ఇదో ముఖ్యమయిన ఘట్టం. ఎందుకంటే, భావిజీవితం చాలా భాగం బడి నాలుగ్గోడల మధ్య అనేకమంది ఉపాధ్యాయుల శిక్షణలో అనేక పరీక్షలకు కూర్చోవటంలోనే గడిచిపోతుంది. వీటన్నిటినీ దాటి, ఏదయినా ఒక ఉద్యోగాన్నో, వృత్తినో చేపట్టి స్వతంత్ర జీవనంలో అడుగుపెట్టడం జరుగుతూంది. స్కూలు వేళలకు సంబంధించిన ఆందోళన ఇంట్లో తల్లిదండ్రుల క్కూడా వుంటుంది. కాబట్టి పిల్లలు బడిలో చేరటం అనేది అటు పిల్లల జీవితంలోను, ఇటు కుటుంబ జీవితంలోనూ ప్రధానమైనదే. మన దేశంలో అయిదో ఏట, అమెరికా, ఇంగ్లండు, రష్యా దేశాల్లో ఆరు, ఏడవయేట స్కూలు జీవితం ప్రారంభమవుతుంది. కాని గ్రామాల్లో చాలామంది బడికిపోవడానికి నోచుకోవటంలేదు. దానికి అనేక కారణాలున్నాయి. అయితే ఈనాడు అనియత విద్యా కార్యక్రమాల ద్వారా పగలు పని పాటలు చేసుకొనే పిల్లలు పాఠశాలకు పోవడానికి అవకాశం కలిగింది. ఈ విధంగా ప్రతిబాలుడు, బాలికకు పాఠశాల చదువుకు అవసరమైన వాతావరణం తల్లిదండ్రులు, సాంఘిక సేవా కార్యకర్తలు, విద్యా వేత్తలు, పాఠశాల అధికారులు కల్పించాలి.

ఈ వయసు పిల్లల్ని పరిశీలించటానికి పాఠశాల చాలా అనువైన స్థలం. ముప్ఫయి, నలభైమంది పిల్లలు అయిదారు గంటలపాటు ఒకే చోట – ఒకే క్లాసులో వుంటారు.

**ఆరవ అధ్యాయం**

# మధ్యస్థదశ

**(ఎనిమిది సంవత్సరాలు)**

ఎనిమిదేళ్ళ వయసు పిల్లల్ని గురించి ప్రత్యేకంగా ఒక అధ్యాయమెందుకని ఆశ్చర్యం కలగవచ్చు. ఏడు, ఎనిమిది, తొమ్మిదేండ్ల వయసు వాళ్ళకి, వీళ్ళకీ మధ్య ఎక్కువ వ్యత్యాసం వున్నదని దీని అర్థంకాదు. ఇది ప్రత్యేకమైన బాల్యదశల మధ్యకాలానికి చెందిన వయస్సు. తొలి బాల్యదశ గడిచిపోయింది. మలి బాల్యదశ (తొలి యౌవనదశ) ఇంకా అంకురించలేదు. ప్రైమరీ పాఠశాల చదువుకు సంబంధించినంతవరకు మధ్య దశలో వుంటారు. పై తరగతుల్లోకి ప్రవేశించే తరుణం, అంటే పెరుగుదల దృష్ట్యా, చదువుల దృష్ట్యా ఎనిమిదేళ్ళ వయసు ఒక సంధి దశకు చెందినదిగా భావించవచ్చు. అంటే పది సంవత్సరాల వయస్సు ప్రారంభమయినప్పుడు, దశకం (teens) లో ప్రవేశించినట్లుగా భావించాలి.

ఎనిమిదేళ్ళ పిల్లలు, పెరుగుదలలో ఎక్కువ చిన్నపిల్లల్ని పోలివుంటారా, పెద్దవాళ్ళని పోలివుంటారా అనేది సందేహాస్పదమైన విషయం. మానసికంగా ఒక వయస్సు వాళ్ళని మరో వయస్సు వాళ్ళ నుంచి వేరేచేసే భేదాలు లేవు. ఒక వయస్సు తాలూకు మార్పులు క్రమ క్రమంగా మరో వయస్సులోనికి దారితీస్తాయి. కాబట్టి, వయస్సునిబట్టి పిల్లల్ని కొన్ని తరగతులగానో, గ్రూపులుగానో విభజించటం అసాధ్యం. కొంతమంది ఆరు, ఏడు, ఎనిమిదేళ్ళ పిల్లల్ని ఒక గ్రూపుగాను, ఎనిమిది నుంచి పన్నెండు వరకు ఒక గ్రూపుగాను విభజిస్తారు. అంటే, వీళ్ళు రెండు గ్రూపుల్లోనూ చేర్చటానికి తగిన కొన్ని ప్రత్యేకతల్ని కలిగిస్తున్నారన్నమాట.

## ఏడవ అధ్యాయం

# తెలియని వయస్సు

### (తొమ్మిది, పది, పదకొండు సంవత్సరాలు)

ఎక్కువ కాలం గడవకమునుపే, ఎనిమిదేండ్ల వారు తొమ్మిది, పది, పదకొండేండ్ల వారుగా మారినట్లు తల్లిదండ్రులు గ్రహిస్తారు. ఈ వయస్సులను కలిపి ఒకటిగా వ్యవహరించుటకు మనస్తత్వ శాస్త్రరీత్యా కారణమేమీ కన్పించదు. ఈ వయస్సులవారిని పాశ్యాత్య దేశాలలో స్కూలు యందలి 'మధ్య తరగతుల' (ఇంటర్మీడియట్ గ్రేడుల)కు చెందిన వారందురు.

వీరి మనస్తత్వం 'ఆనందకరమైన అజ్ఞానము' అని శిశు శాస్త్రవేత్తలు అన్నారు. ఎందుకనగా ఈ వయస్సులో జీవితం సాఫీగా ఒడిదుడుకులు లేకుండా గడచిపోవుటచే వీరిని గురించి అట్టే పరిశీలనలు జరగలేదు. పైకి ఎగిరిపోవుచు, అప్పుడప్పుడు బాధ కలిగిస్తూ, అంతగా మనం పట్టించుకోని 'ఈగ'వలె ఈ వయస్సు పిల్లలను గురించి ఎవరూ అంతగా పట్టించుకోలేదు. కావున ఈ వయస్సులో ఉన్నవారిని "తెలియని వయస్సుకు" చెందినవారన్నాం.

ఓర్వగలిగినంత ఆయాసం వచ్చువరకు మగపిల్లలు చెంగు చెంగున ఎగురుతూ ఆడతారు. ఆడపిల్లలు పండ్లు ఇకిలిస్తూ, ఒకరి కొకరు ముచ్చటలాడుతుంటారు. మగపిల్లలు ఆడపిల్లలు ఒకరితో నొకరు పోట్లాడుకొనుచుందురు. ప్రక్కన పెద్దవారున్నారని కూడా ఆలోచించరు. కొంత మంది తల్లిదండ్రులు ఈ వయస్సప్పుడు తమ పిల్లలను మిక్కిలి అసహ్యించుకుంటారు. ఇందులో ఆశ్చర్యంలేదు. వారితో మెలగుట కష్టసాధ్యమైనపని కాని వారు చాలా వింతగా ఉండుటచే వారిని పరిశీలన చేయుట యుక్తము.

### ఎనిమిదో అధ్యాయం

# తొలి యౌవన దశ

## (పన్నెండు, పదమూడు, పధ్నాలుగు సంవత్సరాలు)

**"ఈ** పిల్లలు పెరుగుతున్నారు" అనే మాట పన్నెండు, పదమూడు, పధ్నాలుగు సంవత్సరాల వయస్సు వారికి బాగా వర్తిస్తుంది. ఈ మూడు సంవత్సరాలలో ఎప్పుడో ఒకప్పుడు ఏపుగా పెరిగి, స్త్రీ పురుషుల దేహాలు, బుద్ధులతో కూడిన వికాసాన్ని పొందుతాయి. ఒక్క సారిగా బాల్యచేష్టలుడిగి పెద్దవారు కాలేరు. ఈ మూడేండ్ల కాలంలో నెమ్మదిగా వారిలో మార్పులు సంభవించి, స్త్రీ, పురుషులగుటకు నాంది ఏర్పడును. ఈ మూడు సంవత్సరాల అంత్యమున ఎక్కువమంది అటు పూర్తి పిల్లలుకాని, పెద్దవారు కాని మధ్యస్థ దశలో వుందురు. దీనినే "తొలి యౌవన" మందురు.

**యౌవనం :** "యౌవనం" యొక్క నిర్వచనాన్ని గురించి అనేక అభిప్రాయాలు కలవు. మామూలుగా అంగీకరించబడిన అభిప్రాయం "బాల్యదశనుండి యుక్తవయస్సు వరకు గల పది సంవత్సరములు" అనేది సరియైనదికాదు. ఎందుకనగా, బాల్యదశ ఎప్పుడువదలి, యౌవనదశ ఎప్పుడు ప్రారంభమగునో ఎవరూ చెప్పలేరు. స్త్రీ పురుషులలో సృజన శక్తి కలిగినప్పుడు బాల్యదశ అంతమైందని చెప్పవచ్చు. దీని నిర్ణయం పిల్లలు పుట్టుట జరిగినప్పుడే తెలియును. బాహ్యముగ కనిపించు చిహ్నములనుబట్టి, బాల్యదశ దాటారని చెప్పుట కష్టం. కావున మునుపటివలెగాక పిల్లలు ఎప్పుడు పరిపక్వ దశకు వచ్చినదీ నిర్ణయించుట కష్టం. అంతేకాక, పూర్తి యౌవనం ఎప్పుడు ప్రాప్తించిందీ నిర్ణయించుట కష్టం. "ఇతడు పూర్తి యౌవనుడు" అని ఖచ్చితంగా నిర్ణయించుటకు ఒక కొలతబద్ద ఏదీ

### తొమ్మిదో అధ్యాయం

# దాదాపు పెద్దవారు

**(పదిహేను, పదహారు, పదహేడు సంవత్సరాలు)**

**ఈ** వయస్సులో వున్న పిల్లలు కొద్ది సంవత్సరాలనుండి పెరుగుటచే, మరికొద్ది సంవత్సరాలలో పూర్తి యుక్త వయస్కులు కాబోవు చున్నారు. ప్రపంచం వారిని పిల్లలవలె భావించును. కాని ఈ యువకులు తమవంతు బాధ్యతను స్వీకరించుటకు సామర్థ్యం కలవారు.

శారీరకంగా వారు తగినంత పెద్దవారై పెండ్లి చేసుకొని తమ పూర్వులవలె ఒక ఇంటిని నెలకొల్పుకోగల వయస్సులో వున్నారు. తెలివి లేక మేధస్సులో పెద్దవారికి సమానులు. అయితే వారి కున్నంత అనుభవముండదు. సాంఘికంగా పరిపూర్ణులు కాలేదు. ఈ వయస్సులోని వారు పెద్దతనం అనే ఇంటి ముంగిటి ద్వారం వరకు వచ్చి లోపల ప్రవేశించుటకు ఆయత్త పడుచున్నారు. కాని ప్రతివారు "ఆగండి, కొద్ది సేపు కాచుకొని ఉండండి" అనే ఆలోచన చెప్పుచున్నారు. యౌవనదశ సమస్యలు ఆ దశయొక్క గుణవిశేషాలవలన ఏర్పడినవి కావు. అవి పై సంఘర్షణ మూలంగా ఉత్పన్నమగుచున్నవి.

**పరిశీలన :** వీరిని గురించి తెలిసికొనుటకు మూలాధారాలు అంతకు ముందు వయస్సులవారికి ఉదహరించినవే. క్రొత్తవేమియు లేవు. చిన్నపిల్లల క్లాసులలోవలె నాలుగు రకాలవారూ ఒకే గదిలో ఉండరు. కొంతమంది ఇంటివద్దను, కొంతమంది ఉద్యోగాలలోను మరికొంతమంది వృత్తివిద్యా కేంద్రాల్లోను, కళాశాలల్లోను, ఉన్నత పాఠశాలల్లో చెదరగొట్టబడి యుందురు. ఒకసారి ఉన్నత పాఠశాల లేక కళాశాలలోని ప్రధానోపాధ్యాయునితో లేక ప్రిన్సిపాలుతో స్కూలు లోని వివిధ శాఖల మధ్య పొందిక ఏ

పదవ అధ్యాయం

# పర్యావ లోకనం

**జీ**వకణం నుండి మొదలిడి యుక్తవయస్సులో వున్న పిల్లల పెరుగుదల, అభివృద్ధులను గురించి వ్రాసిన పై అధ్యాయాలలో మానవ జీవితంలోని మొదటి ఘట్టంను తెలుసుకున్నాం. ఈ మొదటి ఘట్టంను బాల్యదశ అంటాం. ఈ సువిశాలమైన ఘట్టంలోని విషయాలు కొన్నిచోట్ల సూక్ష్మం చేయబడినవి. మరికొన్ని చోట్ల కొన్ని వయస్సులలోని విశిష్టతలను తెలుపుటకు కొన్ని అంశాలు వివరింపబడినవి. దాని ఫలితంగా అన్ని వయస్సులలో గల విస్తృత దృశ్యం చిత్రీకరించబడినది. కాని అందులో యే ఒక్క విషయంను పూర్తిగా విశదీకరించలేదు. కావున పిల్లలను పరిశీలించదలచుకొన్న విద్యార్థులకు, వారిని గురించి తెలుసుకోవాలనే పెద్దలకు ఈ అధ్యాయాల్లోని విషయాలను చదవటం మొదటి మెట్టు. తరువాత, ఇందులో చెప్పబడిన సూత్రాలను, విషయాలను, పద్ధతులను మనస్సు నందుంచుకొని వివిధ బాలబాలికలను ఒంటరిగాను, నలుగురితో కూడియున్నప్పుడు పరిశీలన జరుపుట రెండవ మెట్టు. ఇట్టి పరిశీలన ద్వారా మానవులలో ప్రతి నిమిషం కనిపించుచున్న పెరుగుదల అభివృద్ధులను తెలుసుకొనవచ్చును.

## మన రమణ

మన రమణ యువకుడయినాడు. ఈ మధ్య కాలంలో 80 దశకంలోకి వచ్చి 25 సంవత్సరాలు పైనబడి ఉద్యోగస్తుడై పెండ్లికి సిద్ధంగా ఉన్నాడు. క్రోమోజోములు, జీన్స్‌తో కూడుకున్న ఏక కణ దశనుండి అతడు బాల్యదశను దాటి పొడుగ్గా, దృఢంగా, అవతలవారి చూపు మొదటిలోనే తనమీద పడునట్లు చేయు రమణ జీవితాన్ని ఒక్కసారి గుర్తుకు

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Pillala+Manastatva+Sastram

* * *